బలగం TV
BALAGAM
నిజమే మా బలం.. ప్రజలే మా బలగం
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ ఆదివారం 28 జులై 2024 | www.balagamtv.com | పేజీలు 4

## అసెంబ్లీ సోమవారానికి వాయిదా

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



శాసనసభ సోమవారానికి వాయిదా పడింది. బడ్జెట్‌పై సాధారణ చర్చ ముగియగానే సభను ఈ నెల 29వ తేదీకి సభ వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. 29వ తేదీన ఉదయం 10 గంటలకు సభ తిరిగి ప్రారంభం కానుంది. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శాసనసభ రాత్రి 9:15 గంటల వరకు కొనసాగింది.

# అసెంబ్లీలో మాటల యుద్ధం

- సీఎం రేవంత్ వర్సెస్ మాజీ మంత్రి హరీశ్‌రావు
- అప్పులు కేవలం నాలుగు లక్షల కోట్లే : హరీశ్
- ఓఆర్ఆర్ ను ఎందుకమ్మారు : రేవంత్
- అమ్మలే లీజ్ కు ఇచ్చాం : హరీశ్
- బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ విచారణకు సిద్ధమా అంటూ రేవంత్ ప్రశ్న..
- రెడీ అంటూ హరీశ్ ఆన్సర్



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అసెంబ్లీలో శనివారం బడ్జెట్‌పై చర్చ వాడీవేడీగా సాగింది. బీఆర్ఎస్ నుంచి మాజీమంత్రి హరీశ్‌రావు మాట్లాడగా సీఎం, ఆయనకు మధ్య మాటల యుద్ధం కొనసాగింది . అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ ప్రసంగం ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అప్పుల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని హరీశ్ రావు మండిపడ్డారు.

హరీశ్ రావు మాట్లాడుతూ పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్‌లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారుని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు పదేపదే కేసీఆర్ హయంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఏర్పడేనాటికి వారసత్వంగా రూ.72 వేల కోట్ల అప్పులు వచ్చాయని తెలిపారు. ఈ రూ.7 లక్షల కోట్ల అప్పులలో కొన్ని చెల్లించినవి కొన్ని చెల్లించనివి ఉన్నాయన్నారు. ఇలా మొత్తంగా చూసుకుంటే తాము చేసిన అప్పు రూ.4 లక్షల కోట్లకు పైగా మాత్రమే ఉంటుందన్నారు.అయినా, తాము చేసిన అప్పుల గురించి చెబుతున్న కాంగ్రెస్ నేతలు తాము కూడబెట్టిన ఆస్తుల గురించి కూడా మాట్లాడాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు, దేవాదుల, సమ్మక్క బ్యారేజీ, కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్, సుందిళ్ల భక్తరామదాసు ప్రాజెక్టు ఇలా ఎన్నో ప్రాజెక్టులు కట్టి లక్షలాది ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. ఇదంతా తాము తయారు చేసిన ఆస్తులు కాదా? అని ప్రశ్నించారు. రైతు వేదికలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఇలా ఎన్నో నిర్మించామన్నారు.

**అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు : సీఎం రేవంత్‌రెడ్డి**

హరీశ్ రావు అప్పుల లెక్క చెప్పే సమయంలో అమ్ముకున్న లెక్కలు ఎందుకు చెప్పడం లేదని సీఎం రేవంత్ నిలదీశారు. ప్రాజెక్టులు కట్టినందుకు అప్పులు అయ్యాయని చెబుతున్న మాజీ మంత్రి. భూములు అమ్మిన విషయం ఎందుకు చెప్పలేదన్నారు. లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారని ఆరోపించారు. రూ.700 కోట్ల గొర్రెల పంపిణీలో భారీ అక్రమాలు జరిగాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఇటీవల రూ.80 వేల కోట్లు ఖర్చు చేశామన్న బీఆర్ఎస్, ఇప్పుడు రూ.94 వేల కోట్లు అంటోందని విమర్శించారు. 2006లో కేసీఆర్ వస్తే పాలమూరు ప్రజలు ఆదరించి గెలిపించారని ముఖ్యమంత్రి అన్నారు. మరి పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలోని భూములు.. ఆస్తులు అమ్ముకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అబద్ధాలు చెబితేనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, లోక్ సభ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజాయతీగా పాలన చేసి ఉంటే%?% బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ మీద విచారణకు సిద్ధమా? అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

అయితే తాము ఓఆర్ఆర్‌ను విక్రయించలేదని, అది తిరిగి ప్రభుత్వానికే వస్తుందని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చయ్యాయని తాము మొదటి నుంచీ చెబుతున్నామన్నారు. బతుకమ్మ చీరలపై అసత్యాలు చెప్పి మహిళలను అవమానించారని, ఇందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదా రికార్డ్స్ నుంచి తొలగించాలని కోరారు.

రైతుబంధుపై రూ.72 వేల కోట్లు, రైతు రుణమాఫీకి రూ.28 వేల కోట్లు, ఆసరా పెన్షన్‌కు ఇలా ఎన్నింటినో ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పిందని, కానీ దానిని రూ.25 వేలకు తగ్గించిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం సంతోషమేనని కానీ వైద్య శాఖకు నిధుల కేటాయింపు తగ్గిస్తే ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. అలాగే కేసీఆర్ పేరు నచ్చకుంటే పేరు మార్చి కిట్లు ఇవ్వాలని సూచించారు. కానీ రాజకీయాల కోసం పేదల కడుపు కొట్టవద్దని సూచించారు. ఆరు గ్యారెంటీలపై బాండ్ పేపర్ ఇచ్చి మరీ మోసం చేశారని మండిపడ్డారు. బాండ్ పేపర్ వ్యాల్యూ తీసేశారన్నారు.ఇక నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో పెట్టారని తెలిపారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టి, శ్రీధర్ బాబు విమర్శించారని.. ఇప్పుడు రూ.10 వేల కోట్ల భూములు అమ్మి నిధులు సమీకరిస్తామని చెప్పారని తెలిపారు. రూ.24వేల కోట్లు అదనంగా ఎలా తీసుకువస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలన్నారు.



## వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలకు గానూ విపక్షాల ప్రశ్నలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. వంద శాతం వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. గత ప్రభుత్వం మాదిరి, గొప్పలకు పోలేదని వివరించారు. బడ్జెట్‌పై విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. .మహిళలకు వడ్డీలేనిరుణాల కోసం రూ. 20వేల కోట్లు కేటాయించామన్న ఆయన హైదరాబాద్ ప్రగతికి రూ. 10 వేల కోట్లు పెట్టిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. నూటిని నూరుశాతం గ్యారంటీలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం గొప్పల కోసం భారీ బడ్జెట్‌లు పెట్టిందని, వాస్తవంలో మాత్రం ఏటా రూ.60 వేల నుంచి రూ.70 వేల కోట్లు ఖర్చు చేయలేదని ఆరోపించారు. గొప్పల కోసం అయితే తాము కూడా రూ.3.50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టేవాళ్లమన్నారు."బడ్జెట్?లో పొందిపరిచిన ప్రతి పైసా అర్థవంతంగా ఖర్చు పెట్టాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2.90 లక్షల కోట్లు బడ్జెట్? పెడితే, మేము నిజంగా వారిలా అడ్డగోలుగా, ఊహాజనితంగా ఏదో అలా పెట్టుంటే రూ.3.50 లక్షల కోట్లు అయ్యేది. కానీ మేము పెట్టింది కేవలం రూ.2.91 లక్షల కోట్లు మాత్రమే. అంటే వారు పెట్టిన దానికంటే ఒక వెయ్యి రూపాయలు మాత్రమే పెంచాం.' అని అన్నారు. గత పదేళ్లలో సాగునీటి సమస్య ఏ మాత్రం తీరలేదు : సాగునీటి సమస్య తీరాలనే పోరాడి రాష్ట్రం తెచ్చుకున్నామన్న ఉపముఖ్యమంత్రి, రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం నిర్మించినా, ఉపయోగం లేకుండా పోయిందన్నారు. మేడిగడ్డ వద్ద వచ్చిన నీరు వచ్చినట్లే పోతోందని, నిల్వ చేయలేని పరిస్థితి ఉందని దుయ్యబట్టారు. గత పదేళ్లలో సాగునీటి సమస్య ఏ మాత్రం తీరలేదని ఆక్షేపించారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా, కొత్తగా లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందలేదన్నారు. ప్రాధాన్యత వారీగా సాగునీటి ప్రాజెక్టులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యి నీరు వచ్చే ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పదేళ్ల పాటు పట్టించుకోలేదన్న భట్టి, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి ఉంటే, నల్గొండ జిల్లాకు సాగునీరు అంది ఉండేదని వ్యాఖ్యానించారు. ఏదైనా అభివృద్ధి చర్యల ఫలాలు ఐదు, పదేళ్ల తర్వాత కనిపిస్తాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గత పదేళ్లలో హైదరాబాద్‌కు పెట్టుబడులు భారీగా వచ్చాయని బీఆర్ఎస్ చెప్పుకున్నది. కానీ అంతకుముందు కాంగ్రెస్ చేసిన అభివృద్ధి వల్లే పెట్టుబడులు వచ్చాయన్నది వాస్తవమని తెలిపారు. భాగ్యనగరంలో ఎన్నో భారీ పరిశ్రమలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పుకొచ్చారు.

నాటి కాంగ్రెస్ సర్కార్ చర్యల ఫలితాలు బీఆర్ఎస్ హయాంలో కనిపించాయని డిప్యూటీ సీఎం అన్నారు. కృష్ణా నది నుంచి హైదరాబాద్‌కు రెండు విడతల్లో తాగునీటి పైపులైన్లు వేసింది, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రాష్ట్ర రాజధాని పైపులైన్లు వేసింది మిగితా 3వ పేజీలో

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

- 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ తొమ్మిది రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ వర్గాలు శనివారం తెలిపాయి. హరిబౌ కిషన్ రావు బాగ్డే రాజస్థాన్‌గా గవర్నర్‌గా, జిష్ణు దేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా, ఓమ్ ప్రకాశ్ మాథూర్ సిక్కిం గవర్నర్‌గా, సంతోష్ కుమార్ గంగ్వార్ జార్ఖాండ్ గవర్నర్‌గా, రామెన్ దేకా ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా, సీహెచ్ విజయ్ శంకర్ మేఘాలయా గవర్నర్‌గా నియమితులైనట్లు సమాచారం. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా, అస్సాం గవర్నర్‌గా ఉన్న గులాబ్ చంద్ కటారియా పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులయ్యారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా నియమితులయ్యారు. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

| | | |
|---|---|---|
| తెలంగాణ | - | జిష్టు దేవ్ వర్మ |
| రాజస్థాన్ | - | హరిభౌ కిషన్ రావు బాగ్డే |
| సిక్కిం | - | ఓం ప్రకాశ్ మాథుర్ |
| జార్ఖండ్ | - | సంతోష్ కుమార్ |
| మేఘాలయ | - | సీహెచ్ విజయ శంకర్ |
| మహారాష్ట్ర | - | సీపీ రాధాకృష్ణన్ |
| పంజాబ్ | - | గులాబ్ చంద్ కటారియా |
| అస్సాం | - | లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య |
| ఛత్తీస్ గడ్ | - | రామెన్ దేక |

## భద్రాచలం వద్ద మళ్లీ పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

- రెండో ప్రమాద హెచ్చరిక జారీ

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నది. ఎగువనుంచి వరద నీరు వస్తుండటంతో నీటి ప్రవాహం అంతకంతకూ అధికమవుతున్నది. శుక్రవారం రాత్రి వరకు తగ్గుముఖం పట్టిన వరద ప్రవాహం, శనివారం తెల్లారే సరికి ఒక్కసారిగా పెరిగింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నీటిమట్టం 53 అడుగులకు చేరింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ప్రభావంతో భద్రాచలంలోని కొత్త కాలనీలోకి భారీగా మురుగు నీరు వచ్చి చేరుతోంది. కొత్త కాలనీలో దాదాపు 30 ఇండ్లను మురుగు నీరు ముంచెత్తింది. కొత్త కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. నీరు ఎత్తిపోసే మోటార్లు పాడవడంతో మురుగునీరు పేరుకుపోతోంది. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీకి వరద నీరు చేరింది. ఏఎంసీ కాలనీలో 40 ఇండ్లలో మురుగు నీరు చేరింది. 200 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు అధికారులు. వరద నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు హెచ్చరికలను జారీ చేస్తూ, లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కాగా, గోదవారి ఉధృతితో దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం 25 అడుగులు దాటింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీ శివారులో ఇండ్లలోకి వరద నీరు చేరింది.

## నీతి ఆయోగ్ మీటింగ్‌ను బహిష్కరించిన 10 రాష్ట్రాల సీఎంలు

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో దాదాపు 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పాల్గొనలేదని నీతి ఆయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు మొత్తం 26 మంది సమావేశానికి హాజరయ్యారని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన వెల్లడించారు. సమావేశానికి హాజరుకాని రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, బీహార్, ఢల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, పుదుచ్చేరి(యుటి) ఉన్నాయని ఆయన తెలిపారు. సమావేశానికి హాజరుకాకపోవడం వల్ల వారికే నష్టమని ఆయన వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమావేశం నుంచి వాకౌట్ చేయడం గురించి విలేకరులు ప్రశ్నించగా రాష్ట్రాల అక్షర క్రమంలో పశ్చిమ బెంగాల్‌కు భోజన విరామం అనంతరం మాట్లాడే అవకాశం ఉన్నప్పటికీ మమతా బెనర్జీ అభ్యర్థనను మన్నించి ఆమెకు భోజన విరామానికి ముందే మాట్లాడే అవకాశం కల్పించామని సిఇఓ తెలిపారు.

ఆమెకు ఇచ్చిన సమయం ముగియడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కేవలం మైక్‌పై చిన్నగా కొట్టారని, వెంటనే ఆమె మాట్లాడడం నిలిపివేసి బయటకు వెళ్లిపోయారని ఆయన వివరించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అధికారులు మాత్రం సమావేశంలోనే కొనసాగారని ఆయన తెలిపారు. బీహార్ గురించి జవాబిస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ మిగితా 3వ పేజీలో



### చంద్రబాబుకు 20 నిమిషాలు ఇచ్చారు, నా మైక్ కట్ చేశారు


- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఇండియా కూటమిలోని పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఎవరూ ఈ భేటీకి గైర్హాజరు కాగా.. దీదీ ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. అయితే తాను మాట్లాడుతుండగా.. మైక్ కట్ చేశారని ఆరోపించిన మమతా బెనర్జీ, ఎన్డీఏ మిత్రపక్షమైన టీడీపీ అధినేత మిగితా 3వ పేజీలో

## ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూసి...

- చెల్లిపై బాలుడి లైంగిక దాడి
- ఆపై తల్లితో కలిసి హత్య

**బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో**



ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూసి చెల్లిపై లైంగిక దాడికి పాల్పడి, ఆ చిన్నారిని తల్లితో కలిసి హతమార్చాడు ఓ బాలుడు. మూడు నెలల క్రితం మధ్య ప్రదేశ్‌లోని రెవా జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అదనపు ఎస్పీ వివేక్ లాల్ కథనం ప్రకారం.. పెరట్లో నిద్రిస్తుండగా ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూసిన బాలుడు.. చిన్నారిపై లైంగికదాడికి పాల్పడి, గొంతు నులిమాడు. ఈ విషయాన్ని తల్లికి చెప్పగా ఆమె వచ్చి చూసేటప్పటికి బాలిక ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నది. దీంతో తల్లే కన్నకూతురి గొంతు నులిమి ప్రాణం తీసింది.అదే సమయంలో నిద్ర నుంచి మేల్కొన్న ఆ బాలుడి మరో ఇద్దరు అక్కాచెల్లెళ్లు పడక గది మొత్తం సర్దేశారు. పోలీసులను పక్కదోవ పట్టించేందుకు తాము నిద్రపోయిన ప్రదేశాన్ని మార్చారు. ఇంటి ప్రాంగణంలో తమ కుమార్తె మృతదేహం పడి ఉందంటూ తల్లి ఏప్రిల్ 24న ఉదయం పోలీసులకు ఫోన్ చేసి సమాచారాన్ని అందించారు. దర్యాప్తు సమయంలో ఆధారాలు సేకరించి 50 మందిని విచారించిన పోలీసులు, ఆ కుటుంబ సభ్యుల వాంగ్మూలాల్లో పదేపదే మార్పులు ఉండటాన్ని గుర్తించారు. వాటి ఆధారంగానే అసలు విషయాన్ని తెలుసుకోగలిగారు.

## స్కూల్ భవనంపై బాంబు దాడులు



- సెంట్రల్ గాజాపై ఇజ్రాయిల్ దాడి
- పిల్లలు సహా 30 మంది మృతి

**బలగం టీవీ, జెరూసలెం**

కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చించేందుకు ఇజ్రాయెల్–హమాస్ నేతలు సిద్ధమవుతున్న తరుణంలో, శనివారం సెంట్రల్ గాజాపై ఇజ్రాయెల్ భీకరమైన వైమానిక దాడులను చేపట్టింది. పాలస్తీనా ప్రజలు తలదాచుకున్న ఓ స్కూల్ భవనంపై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో పలువురు చిన్నారులు సహా మొత్తం 30 మంది చనిపోయారని వార్తలు వెలువడ్డాయి. స్కూల్ భవనాన్ని హమాస్ కమాండర్ స్థావరంగా మలుచుకున్నాడని, అక్కడ పెద్ద మొత్తంలో ఆయుధాగారం ఉందని తెలియటంతో దాడులు చేశామని ఇజ్రాయెల్ మిలటరీ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, కాల్పుల విరమణపై అమెరికా, ఈజిప్ట్, ఖతార్, ఇజ్రాయెల్ దేశాలకు చెందిన అధికారులు ఆదివారం ఇటలీలో సమావేశం కానున్నారు.

## యువత డ్రగ్స్‌కు ఆకర్షితులైతే

# దేశ భవిష్యత్తు నాశనం అవుతుంది..

- డ్రగ్స్ నియంత్రణకు పక్కా కార్యాచరణతో పకడ్బందీ చర్యలు..
- గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**బలగం టీవి ,రాజన్న సిరిసిల్ల**

యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుంది అని,జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ ,వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెలా తనిఖీ చేయాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని ,మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై ప్రతి 3 నెలలకు ఒకసారి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ మన జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని, గంజాయి రహిత జిల్లాగా సిరిసిల్ల మార్చే క్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రమేష్, రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి బాలమని, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ భవాని, తదితరులు పాల్గొన్నారు.



## ఆహ్వాన పత్రిక అందజేత

**బలగం టీవి ,వేములవాడ**

జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి నారాయణ రెడ్డి 93వ జయంతిని పునస్కరించుకొని ఈ నెల 29న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించే విశ్వాంబర సినారే జాతీయ సాహిత్య పునస్కార ప్రధానోత్సవ,నూతన పుస్తకం సమన్వితం ఆవిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ వారు ఆహ్వాన పత్రికను అందజేశారు...



## సీపీఆర్ తో నిండు ప్రాణాన్ని కాపాడొచ్చు..

- సీపీఆర్ పై అందరికీ అవగాహన ఉండాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల:**

సీపీఆర్ విధానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని , గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేయడం వల్ల ఆ వ్యక్తి నిండు ప్రాణాలను కాపాడవచ్చుని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు . శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, వైద్యులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వయంగా సీ పీ ఆర్ చేసి చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఒ వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయి, అందువలన సి.పి.ఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలన్నారు. దీనికై ప్రతి ఉద్యోగికి ఈ శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు.

కార్డియాక్ అరెస్టు అయిన వారికి వెంటనే సీపీఆర్ చేస్తూ,108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా ప్రతి మండల కేంద్రంలోని ప్రజలకు, సిబ్బంది, అధికారులకు శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత రావు మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది అని, సీపీఆర్ కార్డియో పల్మనరీ రీసోసియేషన్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని,గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు మరియు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని అన్నారు. సిపిఆర్ అనేది అత్యవసర వైద్య సేవలు వచ్చేవరకు ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రవాహాన్ని అందించడంలో సహాయపడే రక్షక సాంకేతికత యొక్క లక్ష్యం చాతి నొక్కడం మరియు రెస్క్యూ శ్వాసలను అందించడం ద్వారా శరీరమంతా ఆక్సిజన్ తో కూడిన రక్తాన్ని అందిస్తుందని ఇది మెదడు మరియు ఇతర అవయవాలకు ఆక్సిజన్ అందించడంలో సహాయపడుతుందని, నష్ట తీవ్రతను తగ్గిస్తుందని, బ్రతికే అవకాశాలను పెంచుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్,ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి..

- అంబేద్కర్ నగర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల :**

ప్రస్తుత వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.శనివారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పీహెచ్సీ ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని డాక్టర్ కృష్ణవేణి ని అడుగగా, మొత్తం 34 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 24 పూర్తి చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.



## గొల్లపల్లి పెద్దమ్మ ఆలయంలో చోరీ

- బంగారపు పుస్తెలు ముక్కు పోగు చోరీ

**బలగం టీవి, ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరగగా బంగారపు పుస్తెలు ముక్కు పోగు చోరీ అయ్యాయని సంఘ సభ్యులు పేర్కొన్నారు.సిరిసిల్ల- కామారెడ్డి ప్రధాన రహదారికి ఆనికొని ఉన్న ముదిరాజుల కులదైవం అయినటువంటి పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగలు గుడి తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలో పుస్తెలు ముక్కు పోగును ఎత్తుకెళ్లారని గుడి వాచ్మెన్ నరేష్ తెలిపారు. ఇట్టి సమాచారాన్ని కుల సభ్యులకు పోలీసులకు అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుడి పరిసర ప్రాంతాలను పరిశీలించి క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు సేకరిస్తున్నారు. ఆలయ సంఘ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ అన్నారు.

# 'చలో హైదరాబాద్' కు తరలిన కార్మికులు

**బలగం టీవి , తంగళ్లపల్లి**

వస్త్ర వ్యాపార అనుబంధ సంఘాల నాయకులు చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి తంగళ్ళపల్లి,పద్మ నగర్ కు చెందిన కార్మికులు, ఆసాములు, యజమానులు తరలి వెళ్లారు. గత కొద్దిరోజులుగా విద్యుత్ సబ్సిడీ రాకపోవడంతో వస్త్ర వ్యాపార రంగం సంక్షోభంలో కూరుకపోవడంతో యాజమాన్యులు, కార్మికులు,ఆసాములు, అనుబంధ సంఘాల నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మోర రాజు,మోర కిరణ్,సామల శ్రీనివాస్, కుమ్మరి కుంట శ్రీహరి,వేముల బాలకిషన్,గజ్జెల్లి శ్రీనివాస్, కుడికాల కనకయ్య, కార్మికులు,ఆసాములు పాల్గొన్నారు.





## ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ స్కూల్,కాలేజ్ బస్సులపై చర్యలు తీసుకోండి..

- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్

**బలగం టీవి, సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫిట్నెస్ లేని ప్రైవేట్ కాలేజ్, స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ అన్నారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్, కాలేజీ బస్సులపై చర్యలు తీసుకోవాలని శనివారం సిరిసిల్ల పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో డీటీఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేటు స్కూల్, కాలేజీ యజమాన్యాలు ఫిట్ నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నాయని, బస్సులు ఫిట్ నెస్ లేకపోవడం వల్ల ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉంది అని, విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని అన్నారు.గతంలో జిల్లాలో ఫిట్నెస్ లేని బస్సుల వల్ల అనేక ప్రమాదలు జరిగాయని, గత రెండు రోజుల క్రితం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల స్కూల్ బస్సు అజాగ్రత్తతో నడపడంతో, ఆర్టీసి డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రమాదాన్ని నుండి రక్షించడంతో తృటిలో ప్రమాదం తప్పిందని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు పెట్టాలని,అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేటు స్కూల్, కాలేజీ ల బస్సుల పై నిఘా పెట్టి, రూల్స్ వ్యతిరేకంగా నడుస్తున్న బస్సులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, ఏబీవీపీ వింగ్ ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు తదితరులు పాల్గొన్నారు.

## అమాయక ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు..

**సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**




**బలగం టీవి , సిరిసిల్ల**

ఇంటి పత్రాలు, ఖాళీ బాండ్ పేపర్స్ తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వారి ఆస్తులు అక్రమంగా స్వాధీన పరుచుకుంటే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల డీఎస్పి చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ కి చెందిన దుబాల మొండయ్య డబ్బులు అవసరం ఉన్న వారికి ఖాళీ బాండ్ పేపర్ల పైన వారి యొక్క ,ఇంటి పత్రాలను తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలతో అప్పులు ఇచ్చి, అప్పులు కట్టిన యెడల వారి ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాడని తెలిపారు. ఇచ్చిన అప్పు కన్నా ఎక్కువ విలువ గల ఆస్తులు తన పేరు మీద కానీ,ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేస్తూ, అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నా దుబాల మొండయ్య పై పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దుబాల మొండయ్య చేతిలో మోసపోయిన బాధితులు చాలా వరకు ఉన్నారని,అట్టి బాధితులు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సబ్బండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్

- ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- బీసీ సెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ



**బలగం టీవి , రుద్రంగి:**

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సబండ వర్గాలకు సమతుల్యమైన సంపూర్ణ బడ్జెట్ గా తెలంగాణ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని బీసీ సెల్ రుద్రంగి మండల అధ్యక్షుడు గండి నారాయణ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యా వైద్య వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూనే విద్యుత్ సంక్షేమ ఐటీ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని అన్నారు. గతంలో బీసీలకు కేవలం రూ. 4,000 కోట్లు కేటాయించి ఒక్క పైసా ఖర్చు చేయని బిఆర్ఎస్ సర్కార్ ను చూసామన్నారు. అలాగే ఎస్టీ ఎస్సి సంక్షేమానికి పెద్దపీట వేసిందని రైతన్నలు సల్లగా ఉంటేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని నమ్మిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఏకంగా రూ. 72 వేల కోట్లు కేటాయించడం శుభ పరిణామం అని వ్యవసాయ అనుబంధమైన నీటిపారుదలకు 26 వేల కోట్లు కలుపుకుంటే దాదాపు లక్ష కోట్లు అన్నదాతల కోసమే కేటాయించాలని వారన్నారు. రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసావ్ వారికి బోనస్ సబ్సిడీ విత్తనాలు పరికరాలు రైతు బీమా తోఅదనంగా పంట బీమా కూడా ప్రభుత్వ భరిస్తుంది.గ్యాస్ సబ్సిడీ గృహజ్యోతి పథకాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తూనే ఉపాధి కూలీలకు ఏటా 12 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే నూతన గృహ నిర్మాణం కొరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించబోతున్నారని తెలిపారు గత ప్రభుత్వం బడ్జెట్ అంకెలు మాత్రమే కనబడ్డాయని కానీ కేటాయింపు ఏమాత్రం చేయలేదని సొంత వాళ్లకు పళ్లెంలో వడ్డించి ఇతరుల చేతిలో ప్రసాదం మాదిరిగా ఇస్తూ వివక్ష చూపించిందని ఎద్దేవా చేశారు మొత్తానికి ప్రజా ప్రభుత్వము అంటే ప్రజా ఆమోదిత నిర్ణయాలు కేటాయింపులు చేసే అమ్మలాంటి కాంగ్రెస్ తోనే సాధ్యమని మరోసారి నిరుపితమైందని అన్నారు...

## కాంగ్రెస్ నాయకుడు సత్తు శ్రీనివాసరెడ్డి ఔదార్యం



**బలగం టీవి , తంగళ్లపల్లి**

మండలంలోని అంకిరెడ్డి పల్లె గ్రామంలోని బోయిని బాబు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారిని కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన వంతు సహాయం గా 50 కిలో కిలోల బియ్యాన్ని అందజేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సత్తు శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు సెల్ అధ్యక్షులు పొన్నం పరశురాములు పాల్గొన్నారు.

# ఆంధ్రకు నిధుల వరద... తెలంగాణపై బురద

- తక్షణమే బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి
- డీసీసీ కార్యదర్శులు చేలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం లు




**బలగం టీవి, రుద్రంగి:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విపక్షపూరితంగా ఉందని డీసీసీ కార్యదర్శులు చేలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం లు అన్నారు. శనివారం వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు కేవలం ఆంధ్రప్రదేశ్, బీహార్‌లు మాత్రమే కనిపించాయని వారన్నారు.తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారించి తెలంగాణ పై బురద చల్లారని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు కోడలు నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారని ఆశించామని కానీ దక్కింది శూన్యం అని అన్నారు. రూ, 48 లక్షల 21 వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం అన్యాయం అన్నారు. తెలంగాణ ఊసేలేదని అసలు మొత్తం బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.రెండు గంటల ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి తెలంగాణ ఊసే ఎత్తలేదన్నారు.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. తక్షణమే బిజెపి ఎంపీలు రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు.విభజన చట్టం ప్రకారం తెలంగాణ హామీలు అమలు చేయడంతో పాటు, ఐఐఎం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం వెంటనే ప్రకటించాలని, మోదీ ప్రభుత్వంపై చంద్రబాబు, నితీష్ కుమార్ ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ, అల్లూరి సంతోష్ రెడ్డి, సర్గం పరంధాములు,పడాల శ్రీనివాస్,దయ్యాల శ్రీనివాస్,అంబటి శ్రీధర్,బోయిని నర్సయ్య,సుమంతు రాజారెడ్డి,చేంద్రం,ఆశన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మార్కెటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

- ఎస్పీ అఖిల్ మహాజన్




**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల :**

ఆన్ లైన్ మార్కెటింగ్ మోసాల పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్-లైన్ అండ్ మల్టీ లెవల్ మార్కెటింగ్ ,చైన్ (గొలుసుకట్టు) మార్కెటింగ్ ల పేరుతో మోసాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఆన్ లైన ట్రేడింగ్ లో ,గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ, కొన్ని గంటల్లో రెట్టింపు నగదు ఇస్తామంటూ,బహుమతులు ఇస్తామంటూ ఆశావహులకు సైబర్ మోసగల్లు యెర వేసి కుచ్చుటోపీ పెడుతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు..సైబర్ నేరాల భారిన పడకుండా అప్రమత్తత ఒక్కటే అత్యుత్తమ మార్గం అని,సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి పిర్యాదు చేయాలని తెలిపారు.

# వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రాష్ట్ర రాజధాని పైపులైన్లు వేసింది హస్తం పార్టీనేనని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు వచ్చే పైపులైన్‌కు గత పాలకులు రంధ్రం పెట్టి గజ్వేల్‌కు నీరు తీసుకెళ్లారన్నారు.ఓఆర్ఆర్‌పై 30 ఏళ్లపాటు వచ్చే ఆదాయాన్ని ఒక్క ఏడాదిలోనే తీసుకున్నారని ఉపముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రభుత్వం దిగిపోయే ముందు ఓఆర్ఆర్ వేలం వేసుకుని భవిష్యత్‌లో ఆదాయం లేకుండా చేశారని మండిపడ్డారు. పదేళ్లలో ఆరోగ్యశ్రీపై కేవలం రూ.4320 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, తమ ప్రభుత్వం మాత్రం ఆరోగ్యశ్రీ కోసం ఒక ఏడాదికే రూ.1063 కోట్లు కేటాయించినట్లు చర్చల్లో వివరించారు. రాష్ట్రంలో ఒక్కొక్కరిపై రూ.1.76 లక్షలు అప్పు – ఈ నివేదిక ఇదే చెబుతోందన్నారు.



## రాబోయే 2 రోజుల్లో మోస్తరు వర్షాలు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. రోజంతా జల్లులు కురుస్తున్న క్రమంలో హైదారాబాద్ వాతావరణ శాఖ మరోసారి అలర్ట్ చేసింది. ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సముద్ర మట్టానికి 7.6 కి. మీ ఎత్తు వరకు ఆవర్తనం విస్తరించి ఉందని, ఈ ప్రభావంతో వచ్చే రెండు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న- సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఇక హైదరాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గత 24 గంటల్లో ములుగు జిల్లా తడ్వాయిలో 5.54 సెం.మీ, ఏటూరునాగారంలో 5.49 సెం.మీ, మంగపేటలో 5.28 సెం.మీ, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 5.05 సెం.మీ, అశ్వాపురంలో 4.35 సెం.మీ, బూర్గంపాడులో 4.14 సెం.మీ, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 4.56సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలో 4.08 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# నీతి ఆయోగ్ మీటింగ్‌ను బహిష్కరించిన 10 రాష్ట్రాల సీఎంలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు ఉండడంతో నితీష్ కుమార్ నీతి ఆయోగ్ సమావేశానికి రాలేకపోయారని సిఇఓ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్‌డిఐ) కోసం రాష్ట్రాలు పోటీపడాలని, దీని వల్ల పెట్టుబడులు అన్ని రాష్ట్రాలకు ముఖ్యంగా ఎక్కువ విజయం సాధించలేని రాష్ట్రాలకు చేరుతాయని మోడీ అన్నారని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ విలేకరులకు తెలిపారు.జనాభా నియంత్రణ, సున్నా పేదరికం భావన గురించి కూడా సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలపై రాష్ట్రాలు మరింతగా ఖర్చు పెట్టాలని ప్రధాని కోరినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. దీని వల్ల జిల్లాలు ప్రగతి చోదక శక్తులుగా మారతాయని ప్రధాని అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. కొన్ని రాష్ట్రాలు చేసిన సున్నా పేదరికం యోచనను ప్రధాని ప్రశంసించారని, గ్రామస్థాయిలో దీన్ని తీసుకువెళ్లాలని ఆయన సూచించారని సిఇఓ తెలిపారు. మదింపు అనంతరం పేదరిక రహిత గ్రామంగా గామాలను ప్రకించాలని మోడీ రాష్ట్రాలకు సూచించినట్లు ఆయన తెలిపారు.

## 'చంద్రబాబుకు 20 నిమిషాలు ఇచ్చారు, నా మైక్ కట్ చేశారు'

(మొదటి పేజీ తరువాయి)

నారా చంద్రబాబు నాయుడుకు మాత్రం 20 నిమిషాలు ఇచ్చారని తెలిపారు. తమ రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి తాను మాట్లాడటం ప్రారంభించగానే.. తన మైక్ ఆఫ్ చేశారని ఆమె ఆరోపించారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పశ్చిమ బెంగాల్‌పై వివక్ష చూపారని.. రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ తాను మాట్లాడగానే తన మైక్ ఆపేసి.. మాట్లాడకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. తనను మాట్లాడకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని తాను ప్రశ్నించానని.. ప్రతిపక్షాల తరఫున హాజరైంది తాను ఒక్కదాన్నేనని మమతా బెనర్జీ చెప్పారు. విపక్షాల నుంచి వచ్చిన తను ఒక్కదాన్ని కూడా వారు ఆపారని ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు తనకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. ఇతర బీజేపీ సీఎంలకు కూడా 15 నిమిషాలు కేటాయించారని తెలిపిన దీదీ.. తనకు మాత్రం 5 నిమిషాల కంటే తక్కువ సమయం ఇవ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా చేయడం అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడమేనని ఆమె విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని తేల్చి చెప్పేశారు.ఇక మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్ సమావేశాన్ని ఒక వేదికగా చేసుకున్నారని విమర్శలు చేశారు.

# ఆయనది... హాఫ్ నాలెడ్జ్

- మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్‌రావు కామెంట్స్
- హరీశ్‌రావుకు ఆకారం పెరిగిందన్న కోమటిరెడ్డి



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ అసెంబ్లీలో 2024–25 వార్షిక బడ్జెట్ పద్దుపై చర్చ హాట్ హాట్‌గా కొనసాగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు, మంత్రి కోమటిరెడ్డి మధ్య మాటల యుద్ధం నడిచింది. 2001లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లో పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ వస్తే దళితుడినే సీఎం చేస్తామని చెప్పి అబద్ధాలను ఆనాటి టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ మొదలు పెట్టిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 24 గంటల కరెంట్ ఇచ్చామని చెబితే తాను ఓ సబ్ స్టేషన్ కు వెళ్లి పరిశీలించానని అక్కడే పని చేసే ఆపరేటర్ 9 ఏళ్ల నుంచి ఏనాడు 14 గంటల విద్యుత్ సప్లై కాలేదని చెప్పారని కోమటిరెడ్డి గుర్తు చేశారు. మోసాలు, అబద్ధాలు బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచే పుట్టాయని మంత్రి సెటైర్లు వేశారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి దళిత ప్రతిపక్ష నాయకుడు ఉంటే 13 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సంతలో పశువులను కొన్నట్లు ఆనాడు కొని కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని కోమటిరెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ బడ్జెట్‌పై చీల్చిచెండాడుతాడని పత్రికల్లో వార్తలు వస్తే తాను తొమ్మిది గంటలకు వచ్చి కూర్చున్నానని అయితే కేసీఆర్ కు వచ్చే మొఖం లేక హరీశ్‌రావును పంపారన్నారు. ఈ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందిస్తూ.. కోమటిరెడ్డికి 'హాఫ్ నాలెడ్జ్' ఉందనడంతో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ కల్పించుకుని హాఫ్ నాలెడ్జ్ పదం విరమించుకోవాలని హరీశ్ రావును కోరి రికార్డుల నుంచి తొలగించారు. దీనికి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావుకు ఆకారం పెరిగిందని అసలు నాలెడ్జ్ లేదని కౌంటర్ ఇచ్చారు. హరీశ్‌రావు గతంలో డమ్మీ మినిస్టర్ అని, డమ్మీ అల్లుడు అని కోమటిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు.

# నేడు లాల్ దర్వాజ బోనాలు

- ఆలయంలో ఏర్పాట్లు పూర్తి
- భారీ బందోబస్తు
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. కాగా.. లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీ మండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇక.. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

కాగా.. లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు




విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడించారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా.. లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెతిఫైల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959 226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడించారు.

**వాహనాల మళ్లింపు**

హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు.

చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు.

మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు.

ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం

చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు

చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు

మొగల్‌పురా, మీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను మీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

# 13 మంది డీఎస్పీలకు పదోన్నతులు




బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పనిచేస్తున్న డీఎస్పీలకు అడిషనల్ ఎస్పీలుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీలుగా పనిచేస్తున్న కె శంకర్, డి. ఉపేంద్రా రెడ్డి, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న బి. ప్రతాప్‌కుమార్, ఎ.విశ్వప్రసాద్, ఏసీబీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న బి. శ్రీకృష్ణాగౌడ్, డి.కమలాకం రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తూ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అంబర్‌పేటలోని పీటీసీలో డీఎస్పీలుగా పనిచేస్తున్న జి.వెంకటేశ్వర బాబు,పిచ్చయ్య, ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న జె. నర్సయ్య, నిజామాబాద్‌లోని సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న బి. కిషన్‌కు అడిషనల్ ఎస్పీలుగా ప్రమోషన్ కల్పించారు. హైదరాబాద్‌లోని టీజీపీఏలో ఉన్న ఎండీ.మాజిద్, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డీఎస్పీగా పనిచేస్తున్న జి. బస్వారెడ్డి, సైబరాబాద్ సీఐ సెల్‌లో ఏసీపీ ఉన్న కె.పుల్లయ్యకు అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన అధికారులంతా 15 రోజుల్లో డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని రవిగుప్తా ఆదేశించారు.

# నీతి ఆయోగ్‌లో కీలక నిర్ణయాలు




బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రులకు ప్రధాని మోడీ దిశానిర్ధేశం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. నీతి ఆయోగ్ సమావేశం నుంచి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మధ్యలోనే వాకౌట్ చేశారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఏడుగురు విపక్ష పాలిత రాష్ట్రాల సీఎంలు డుమ్మా కొట్టారు . కేంద్ర బడ్జెట్‌లో తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారు.

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ ఎదగడానికి, 2047 నాటికి మన ఆర్థిక వ్యవస్థను 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడం పైనా ప్రధానంగా చర్చించారు. ప్రజల జీవనాన్ని సులభతరం చేసేందుకు నాణ్యమైన విద్యుత్, శుద్ధి చేసిన తాగు నీరు, నాణ్యమైన వైద్యసేవలు, పాఠశాలలను అందుబాటులో ఉంచేందుకు ఏం చేయాలన్నదానిపై కూడా సమావేశంలో దృష్టి పెట్టారు.

## బోనాల పండుగకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

- సీపీ సుధీర్ బాబు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక




వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# 4 ఏండ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేస్తాం

- పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు.. అది ఒరిజినల్ సిటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరం

పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ...పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమని



ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

"అక్బరుద్దీన్ ఆరోపణల్లో వాస్తవం లేదు.. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను ప్రచారంలో వినియోగించారని అమిత్ షా, కిషన్ రెడ్డిపై ఫిర్యాదు చేసేందే కాంగ్రెస్. ఎవరు ఔనన్నా కాదన్నా మోదీ దేశానికి ప్రధానమంత్రి... ఆయన రాష్ట్రాలన్నింటికి పెద్దన్నలాంటి వారు. గుజరాత్, బీహార్‌లా తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఆయన్ను కోరాం. వివక్ష చూపకుండా పెద్దన్నలా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసాం. ఈ మాటలు నేను ఎక్కడో చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా. రాజకీయ ప్రయోజనం కోసం కాదు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే మోదీని పెద్దన్నలా వ్యవహరించాలని చెప్పా. ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని మేం మాటలతో కాలయపన చేయం. అక్బరుద్దీన్‌కు నేను మాట ఇస్తున్నా. 2029 ఎన్నికల నాటికి మెట్రో రైల్‌లో ఓల్డ్ సిటీలో తిరుగుతాం.. మేం ఏం చెప్పామో అది చేసి తీరుతాం. కేంద్రం నిధులు ఇచ్చినా. ఇవ్వకపోయినా ఓల్డ్ సిటీ మెట్రో పూర్తిచేస్తాం" అని సీఎం పేర్కొన్నారు.

మెట్రో నిర్మాణంపై ఎల్ అండ్ టీతో చర్చలు జరుగుతున్నాయన్నారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మాణానికి టెండర్లు గత ప్రభుత్వం పిలిచిందన్నారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ వరకు 33 కి.మీ. నిర్మాణానికి టెండర్లు వేశామని.. స్థిరాస్తి సంస్థలకు మేలు చేసేందుకే..ఆ మార్గంలో మెట్రో అని తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నిర్మించనుందన్నారు. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం ఉంటుందన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే.. కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే మొదలుపెట్టామన్నారు. పాతబస్తీ, ఎయిర్ పోర్ట్‌కు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని రేవంత్ వెల్లడించారు.

## కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్ మెట్రోకు ఒక్క రూపాయి ఇవ్వలేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



తెలంగాణపై ప్రధాని మోడీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారు. ఎన్నిసార్లు తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోడీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధిని నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఎన్‌డిఎ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బిజెపికి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని, కానీ ఏం ప్రయోజనం అని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి మన రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపికి 8 సీట్లు ఇచ్చింది.. రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని అడిగారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఇదే కేంద్రం హైదరాబాద్ మెట్రోను విస్మరిస్తూ మిగతా రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్ట్‌లకు మాత్రం భారీగా నిధులు కేటాయిస్తుందని లెక్కలతో సహా కెటిఆర్ వివరించారు. ఉత్తర ప్రదేశ్ (4 ప్రాజెక్టులు) రూ. 5,134.99 కోట్లు, మహారాష్ట్ర (3 ప్రాజెక్టులు) రూ. 4,109 కోట్లు, గుజరాత్ (3 ప్రాజెక్టులు) రూ. 3,777.85 కోట్లు, ఢిల్లీ (2 ప్రాజెక్టులు) రూ. 3,520.52 కోట్లు, కర్ణాటక- రూ. 1880.14 కోట్లు, మధ్యప్రదేశ్ (2 ప్రాజెక్టులు) రూ. 1,638.02 కోట్లు, బీహార్ %-% రూ. 1,400.75 కోట్లు, తమిళనాడు రూ. 713 కోట్లు, కేరళ (2 ప్రాజెక్టులు) రూ. 146.74 కోట్లు, రాపిడ్ రైల్ ప్రాజెక్ట్ (ఢిల్లీ -ఘజియాబాద్) రూ. 1,106.65 కోట్లు అని తెలిపారు. గత పదేళ్లలో దేశంలోని 20 మెట్రో ప్రాజెక్ట్‌ల కోసం మోడీ ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు భారీగానే నిధులు కేటాయించిందని, కానీ తెలంగాణకు మాత్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలో జరిగిన అన్యాయాన్ని మోడీకి వివరించి రాష్ట్ర బిజెపి ఎంపీలు నిధులు తేవాలని డిమాండ్ చేశారు.

# ఆరంభం అదుర్స్

- తొలి టీ20లో శ్రీలంకపై భారత్ భారీ ఘన విజయం
- 43 పరుగుల తేడాతో విక్టరీ
- అర్ధ సెంచరీ బాదిన సూర్య కుమార్



**బలగం టీవి, స్పోర్ట్స్ బ్యూరో**

భారత జట్టు శ్రీలంక టూర్‌ను విజయంతో ఆరంభించింది. ఆతిథ్య శ్రీలంకను చిత్తు చిత్తుగా ఓడించింది. పల్లెకెలె స్టేడియంలో మ్యాచ్‌లో టీమిండియా 43 పరుగుల తేడాతో విక్టరీ కొట్టింది.

ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 213 పరుగులు చేసింది. కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే సూర్యకుమార్ యాదవ్(58) అర్ధ శతకంతో విరుచుకుపడ్డాడు. రిషభ్ పంత్(49), ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (45)లు సైతం వీరవిహారం చేయడంతో లంకకు టీమిండియా భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో లంకను 170కే ఆలౌట్ చేసిన భారత్ మూడు టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

భారత్ నిర్దేశించిన భారీ ఛేదనను లంక ఓపెనర్లు పథుమ్ నిశాంక(79), కుశాల్ మెండిస్(వికెట్ కీపర్)లు ధాటిగా ఆరంభించారు. పవర్ ప్లేలో భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ బౌండరీల మోత మోగించారు. దాంతో, లంక స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. తొలి వికెట్‌కు 84 రన్స్ జోడించి ప్రమాదకరంగా మారుతున్న ఈ జంటను అర్ష్‌దీప్ సింగ్ విడదీశాడు. దాంతో, లంక స్కోర్ నెమ్మదించింది. కుశాల్ పెరీరా(20) అండగా రెచ్చిపోయిన నిశాంక భారత శిబిరంలో గుబులు రేపాడు. 15వ ఓవర్ తొలి బంతికి అతడిని బౌల్డ్ చేశాడు. అదే ఓవర్లో రెండో ఫోర్లు బాదిన పెరీరాను సైతం వెనక్కి పంపాడు. అక్కడితో లంక పతనం మొదలైంది. బిష్ణోయ్ బౌలింగ్‌లో కెప్టెన్ చరిత అసలంక(0) ఔట్ కాగా.. ఆ తర్వాత రియాన్ పరాగ్ వేసిన ఓవర్లో ఆతిథ్య జట్టు దసున్ శనక(0), కమిందు మెండిస్(12)లను కోల్పోయి మ్యాచ్ చేజార్చుకుంది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు యువ ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(40), శుభ్‌మన్ గిల్(34)లు అదిరే అరంభమిచ్చారు. తొలి ఓవర్ నుంచే బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు కొట్టడంతో 5ఓవర్లకే స్కోర్ 50 దాటింది. అయితే.. దిల్షాన్ మధుశనక ఈ జోడీని విడదీశాడు.



అతడు వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ బాది చివరి బంతికి క్యాచ్ ఇచ్చాడు. దాంతో తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం బంతి అందుకున్న వనిందు హసరంగ() డేంజరస్ యశస్వీని బోల్తా కొట్టించాడు. డిఫెన్స్ ఆడబోయిన యశస్వీని వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ స్టంపౌట్ చేశాడు. దాంతో, టీమిండియా 74 వద్ద రెండు వికెట్లు కోల్పోయింది.ఆ తర్వాత సునామీలా సూర్యకుమార్ యాదవ్(58) లంకను హడలెత్తించాడు. తన ట్రేడ్‌మార్క్ సుప్లా షాట్లతో అలరిస్తూ మళ్లీ స్కోర్‌బోర్డులో ఊపు తెచ్చాడు. అర్ధ సెంచరీతో చెలరేగిన సూర్యకు రిషభ్ పంత్() చక్కని సహకారం అందించాడు. పథిరన ఓవర్లో సూర్య వెనుదిరిగాక గేర్ మార్చిన పంత్ మెరుపు షాట్లతో విరుచుకపడ్డాడు. హాఫ్ సెంచరీకి చేరువైన పంత్‌ను వెనక్కి పంపిన ఈ యార్కర్ కింగ్ నాలుగు వికెట్లతో రాణించాడు. దాంతో, భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 213 రన్స్ చేసింది. టీ20ల్లో శ్రీలంకపై టీమిండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం.



## కమర్షియల్ సినిమాల్లో చేయడం నచ్చదు

కమర్షియల్ సినిమాల్లో చేస్తే డబ్బు, ఫేమ్ సులభంగా వస్తుంది. కానీ అలా చేయడం తనకు నచ్చదని... కావాలనుకుంటే నటిగా సక్సెస్ అయ్యేందుకు సులభమైనమైన మార్గాన్ని ఎంచుకోవచ్చు అని బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ అన్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ "ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలకు బదులు గ్లామర్ క్యారెక్టర్స్‌తో ఉన్నకమర్షియల్ సినిమాలు చేసి ఉండొచ్చు. అలాంటి చిత్రాల్లో నటిస్తే త్వరగా ప్రేక్షకుల్లోకి వెళ్తాం. పాపులారిటీ, బాక్సాఫీస్ నంబర్లు గ్యారంటీగా వస్తాయి. నాలో ఆలోచనల్లో కమర్షియల్ యాంగిల్ లేదు. సినిమా రంగంలో నటిగా రాణించడమనేది చాలా క్లిష్టమైన విషయం. విభిన్నమైన కథలను ప్రేక్షకులకు అందజేయడమే లక్ష్యంగా చిత్రాలు ఎంచుకుంటున్నా. దానివల్ల విజయాల కంటే కూడా పరాజయాలు వస్తుంటాయి. కానీ, ఒక నటిగా ఇలాంటి చిత్రాలు నా ఎదుగుదలకు మరింత ఉపయోగపడతాయని నమ్ముతున్నా. సవాల్ విసిరే పాత్రలు చేయడమే నాకు ఆనందంగా ఉంటుంది" అని అన్నారు.

జాన్వీకపూర్ నటించిన తాజా చిత్రం 'ఉలఝ్'. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జంగ్లి పిక్చర్స్ సంస్థ నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రని పోషించారు. ఆగస్టు 2న ఇది విడుదల కానుంది. తెలుగులో ఆమె దేవర చిత్రంలో నటిస్తోంది. దానితో పాటు రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో వస్తున్న చిత్రంలో కూడా ఆమె కథానాయికగా ఎంపికైంది.

# రోయింగ్‌లో భారత్ శుభారంభం



**బలగం టీవీ, పారిస్**

పారిస్ ఒలింపిక్స్ 2024లో రోయింగ్ విభాగంలో భారత్ శుభారంభం చేసింది. ఏకైన రోవర్ బాల్‌రాజ్ పన్వర్ పురుషుల సింగిల్ స్కల్స్ ఈవెంట్‌లో హీట్స్‌లో నాలుగో స్థానంలో నిలిచి రెపిచేజ్ రౌండ్‌కు అర్హత సాధించాడు. అంటే సెమీఫైనల్ లేదా ఫైనల్‌కు వెళ్లేందుకు అతడికి మరో ఛాన్స్ దక్కింది. హీట్ 1లో అతడు 7:07.11 నిమిషాల్లో రేసును కంప్లీట్ చేశాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం రెపిచేజ్ రౌండ్ పోటీలు జరగనున్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో రోయింగ్ ఈవెంట్స్ జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు జరగనున్నాయి. భారత సైన్యంలో పనిచేస్తున్న బాల్‌రాజ్ పన్వర్ దక్షిణ కొరియాలో జరిగిన ఆసియన్, ఓసియానియన్ రోయింగ్ ఒలింపిక్ క్వాలిఫికేషన్ టోర్నీలో కాంస్య పతకం నెగ్గడం ద్వారా పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు.

**షూటింగ్‌లో నిరాశ**

భారత షూటర్లకు నిరాశ తప్పలేదు. 10మీ ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో రమిత-అర్జున్ బబుతా జోడీ 628.7 స్కోర్‌తో ఆరో స్థానంలో నిలిచింది. మరో జోడీ వలరివన్- సందీప్ సింగ్ 626.3 పాయింట్లతో 12 స్థానంలోనే నిలిచింది.టాప్-4లో ఉన్న వారు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.





పారిస్ వేదికగా అట్టహాసంగా జరిగిన ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలకు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కుటుంబం హాజరయింది. చిరంజీవి తన భార్య సురేఖ, తనయుడు రామ్‌చరణ్, కోడలు ఉపాసన, మనవరాలు క్లీంకారతో కలిసి వారు ఈ మెగా ఈవెంట్‌లో సందడి చేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను చెర్రీ సతీమణి ఉపాసన సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి. ఇక చిరు కూడా ఒలింపిక్ జ్యోతిని పట్టుకుని ఫొటో దిగారు. దాన్ని ఆయన తన ట్విట్టర్ అకౌంట్‌లో షేర్ చేశారు. బలగం టీవీ, పారిస్



## అల్లరి నరేష్ కొత్త సినిమా షురూ..!

**బలగం టీవీ, హైదరాబాద్**

టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లో తన తర్వాతి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. అల్లరి నరేష్ 63వగా సినిమాగా వస్తున్న ఈ సినిమా శనివారం గ్రాండ్‌గా లాంఛ్ అయ్యింది. ఫ్యామిలీ డ్రామా చిత్ర దర్శకుడు మెహర్ తేజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. రుహాణి శర్మ ఈ సినిమాలో హీరోయిన్ గా నటించనుంది. నేడు ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరుపుకోగా వారం రోజుల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ నాగవంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు.